# CONSUMER CLUB 2014-15

**A.** ***Sri K. Shaik Nabi Rasool*** B.Com., Cell: 98667 14867, 94407 22404

**Member**: State Consumer Protection Council, Govt. of Andhra Pradesh

**Member:** Dist. Food Advisory Committee, Atp.

**Associate Editor:** Viniyogadarsini ( Monthly )

**State Executive Member:** Citizen Forum against Corruption , 9-4-131-IB 205, Upstairs, + Nadeem Colony, Toly Chowki, Hyderabad – 515 008. Ph : 040 - 23560064

**Residence**: 28/990 B, upstairs, modern Housing colony, Sangamesh Nagar, Anantapur. AP

**B.** ***Sri Y. Mohan*** **Cell** : 90597 09394

**President**: Consumer Rights Organisation, Anantapur District

**C.** ***Sri B. Satesh Babu,*** **Cell** : 92473 75760

**Editor**: Viniyogadarsini ( Monyhly), Ananthapuramu

**D.** ***Sri P. Ravindranath Reddy*** **Cell** : 98855 24889

**President**: Consumer Forum, Anantapur District

**E.** ***Sri G. Suresh Kumar*** **Cell**: 99632 19944

**Organizing Secretary**: State Consumer Forum

## Activities taken Up

### 1. Extension Lecture cum Poster exhibition and Pamphlets on Sep' 11th, 2014

**By Sri K. Nabi Rasool , Y. Mohan and B. Sateesh Babu at 11 am -1 pm**










EXTENSION LECTURE
B. Satish
By


Ananthapuramu
Consumer Club
LECTURE
11th Sep' 2014
B. Satish babu
By


వినియోగ దర్శిని


By
CONSUMER RIG





మరియు
మాసపత్రిక సంయుక్త ఆధ్వర్యములో
చైతన్య సదస్సు






SILENCE PLEASE


K.S.N. Govt Degree College For Women
Ananthapuramu
Consumer Club
EXTENSION LECTURE
11th Sep' 2014
By K. Nabi Rasool Y. Mohan & B. Satish babu
వినియోగ దర్శిని
మార్చి 15వ తేది ప్రపంచ వినియోదారుల దినోత్సవం పురస్కరించుకొని
"వినియోగదారుల హక్కుల సంస్థ" మరియు
"వినియోగదర్శిని" మాసపత్రిక సంయుక్త ఆధ్వర్యములో


K.S.N. Govt Degree College For Women
Ananthapuramu
Consumer Club
EXTENSION LECTURE
11th Sep' 2014
By K. Nabi Rasool Y. Mohan & B. Satish babu
CONSUMER RIGHTS ORGANISATION
వినియోగ దర్శిని
మార్చి 15వ తేది ప్రపంచ వినియోదారుల దినోత్సవం పురస్కరించుకొని
"వినియోగదారుల హక్కుల సంస్థ" మరియు
"వినియోగదర్శిని" మాసపత్రిక సంయుక్త ఆధ్వర్యములో




Consumer Club
EXTENSION LECTURE
By


Consumer Club
EXTENSION LECTURE
By


K.S.N. Govt Degree College For Women
Ananthapuramu
Consumer Club
EXTENSION LECTURE
11th Sep' 2014
Y. Mohan & B. Satish babu


K.S.N. Govt Degree College For Women
Ananthapuramu
Consumer Club
EXTENSION LECTURE
11th Sep' 2014
By K. Nabi Rasool Y. Mohan & B. Satish babu
CONSUMER RIGHTS ORGANISATION
వినియోగ దర్శిని







K.S.N. Govt Degree College For Women
Ananthapuramu
Consumer Club
EXTENSION LECTURE
11th Sep' 2014
By K. Nabi Rasool Y. Mohan & B. Satish babu
CONSUMER RIGHTS ORGANISATION
వినియోగ దర్శిని


11th Sep' 2014
వినియోగ


LECTURE
11th Sep' 2014
Y. Mohan & B. Satish babu
వినియోగ దర్శిని





ఆహార పదార్థాలలో కల్తీలు సంభవించే వ్యాధులు కల్తీలను గుర్తించే విధానం

| ఆహార పదార్థాలు | కల్తీ పదార్థాలు | సంభవించే వ్యాధులు | కల్తీ గుర్తించే విధానం |
|---|---|---|---|
| కందిపప్పు | కేసరి పప్పు, మెటానిల్ ఎల్లో రంగు పూత | పక్షవాతం, క్యాన్సర్ | ఎక్కువ సేపు నీటిలో నానబెట్టిన రంగు తేలును. |
| శెనగపిండి | మొక్కజొన్న పిండి బఠాని పిండి, డాక్ పౌడర్ | పక్షవాతం | నీటిలో కలిపిన నిమ్మరసంలో వేసిన బుడగలు వచ్చును (లేదా) రెండుముక్కలు అయోడిన్ కలిపితే బ్లూ రంగు వచ్చును. |
| ఆవాలు | ఆర్జిమోన్ గింజలు నల్ల రాగులు | జీర్ణకోశ వ్యాధులు | నల్లరాగులు రుచి చూస్తే తెలుస్తుంది. అర్జిమోన్ గింజలు భూతద్దంలో లేదా తెలుస్తుంది. |
| మిరియాలు | బొప్పాయి గింజలు | జీర్ణకోశ వ్యాధులు | గ్లాసు నీటిలో కల్తీ అయిన మిర్యాలు వేస్తే కల్తీ గింజలు తేలుతాయి. |
| పసుపు పొడి | బియ్యం పిండి, మెటానిల్ రంగు | క్యాన్సర్, జీర్ణకోశ వ్యాధులు, కంటి చూపు తగ్గుట | నీటిలో వేసిన పిండి అడుగున మిగులును. |
| మిరప పొడి | ఇటుక పొడి | రక్త హీనత | నీటిలో వేసిన అడుగున మట్టిచేరును. |
| ధనియాలు పొడి | రంపపు పొడి | క్యాన్సర్ | నీటిలో వేసిన రంపపు పొడి తేలును. |
| జీలకర | పచ్చగడ్డి విత్తనాలు | అజీర్ణం | జీలకరను అరచేతిలో వేసుకొని మరో అరచేతితో నలిపిన అరచేతులు నల్లగా మారితే కల్తీ జరిగినట్లు |
| లవంగాలు | నూనె తీసి వేయుట | ఆర్థిక నష్టం | లవంగాలో నూనె,ఏలకల్లో గింజలు తీసివేయడం వల్ల సన్నగా ముడిగినట్లు కనిపించును |
| ఏలకులు | గింజలు లేనివి | ఆర్థిక నష్టం | |
| కాఫీ పొడి | చింత గింజలు | చిన్న ప్రేగులకు హాని | కొద్దిగా కాఫీపొడిని చల్లని నీళ్ళలో బాగా కలిపి కాఫీ పొడి నీటిపై తేలుతుంది. చింతగింజల పొడి అడుగు భాగంలో చేరి నీటిని ఎర్రని రంగులోమారుస్తుంది. |
| టీ పొడి | వాడిన టీ పొడిని సేకరించి దానికి రంగు,రుచి,వాసనకు రసాయనాలు కలుపుట | ఎపిగాస్ట్రైటిస్ (కడుపు నొప్పి) | గ్లాసు నీటిలో కొంచెం టీ పొడి వేస్తే రంగు తేలును. |
| వేరుశెనగ నూనె నువ్వుల నూనె | సోయాబీన్ నూనె ఆర్జిమోన్ నూనె | ఉదరకోశ వ్యాధులు, కంటి చూపు తగ్గుట, గుండెసంబంధిత వ్యాధులు. | ఒక స్పూన్ నూనెలో ఒక స్పూన్ గాఢ ఉదజహరికామ్లం, కొంచెం పంచదార కలిపినప్పుడు గ్లాస్ ట్యూబ్‌లో చూసిన అడుగున గులాభిరంగుగా మారును. |
| నెయ్యి | వనస్పతి, ఆర్జిమోన్ ఆయిల్ | ఆర్థికనష్టం | పై విధంగానే చేయవలెను |
| కొబ్బరి నూనె | వైట్ ఆయిల్ మినరల్ ఆయిల్ | జుట్టు రాలుట | కొబ్బరి నూనె ఫ్రిజర్‌లో ఉంచిన మంచిదయితే గడ్డ కట్టును. కల్తీ ఉంటే గడ్డ కట్టదు. |
| స్వీట్స్, కేక్స్ | నిషేధిత రంగులు దాల్డిన్ టిపి | క్యాన్సర్, ఉదర సంబంధిత వ్యాధులు | రుచి, వాసన చూసి కనుక్కోవచ్చు |



## చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే

# సమస్యల పరిష్కారం

### రాష్ట్ర ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబర్ కంబదూరి షేక్ నబిరసూల్

(రవీంద్ర ప్రసాద్)


విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు విద్యాతో పాటు చట్టాలపై అవగాహన కల్పించుకున్నపుడే భవిష్యత్తులో మనకు ఎదురయ్యే సమస్యలను సునాయశంగా ఎదుర్కోగలమని రాష్ట్ర కన్సూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబర్ కంబదూరిషేక్ నబిరసూల్ విద్యార్థులకు సూచించారు. అనంతపురం పట్టణంలోని కె.ఎస్.ఎల్.ఎన్. మహిళా కళాశాలలో జాతీయ వినియోగదారుల సంఘాల సమాఖ్య మరియు "వినియోగదర్శిని" మాస పత్రిక ఆధ్వర్యంలో వినియోగదారుల రక్షణ చట్టంపై డిగ్రీ విద్యార్థులకు కల్పించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా ప్రసంగించారు. ఈ అవగాహన సదస్సుకు మహిళా కళాశాల ప్రిన్సిపాల్, డిపార్ట్‌మెంట్ హెడ్ బృంద అధ్యక్షుతన జరిగిన ఈ సదస్సుకు జాతీయ మానవ హక్కుల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మరియు జాతీయ వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా అధ్యక్షుడు యల్లంగారి మోహన్, వినియోగదారుల మాసపత్రిక " వినియోగదర్శిని" ఎడిటర్ భూపాళం సతీష్‌బాబులు అతిధులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా నబిరసూల్ మాట్లాడుతు సమాజంలో డబ్బు చెల్లించే వస్తువులు, సేవలు పొందే ప్రతి ఒక్కరూ వినియోగదారుడే. ప్రతి వ్యక్తి ఓటరు కాక పోవచ్చు కాని ప్రతి ఒక్కరూ వినియోగదారుడేనని తెలిపారు. కొంత మంది స్వార్థపరులు లాభార్జనే ధ్యేయంగా కల్తీల వంటి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు మోసాలకు గురి కాకుండా వారి సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై పడింది. దీని పర్యవసానమే వినియోగదారుల రక్షణ కోసం భారత దేశంలో తొలిసారిగా వినియోగదారుల పరిరక్షణ చట్టం 1986 అమలులోకి వచ్చిందన్నారు. మన నిత్య జీవితంలో ప్రతి రోజూ ఎన్నో రకాల వస్తువులను మరియు సేవలను వినియోగిస్తుంటామని, అందువల్ల వినియోగదారుడు ఎదుర్కొనే ఏ సమస్యనైనా ఈ చట్టం యొక్క విస్తృత పరిధిలోకి వస్తుందన్నారు. మనం నిత్యం భుజించే ఆహార పదార్థాలు అంటే బియ్యం, పప్పులు, వంటనూనెలు, డాల్డా నెయ్యి, కారం, పసుపు, స్త్రప్పు తదితరాలలో కల్తీ కలిపినా, తూకంలో తక్కువ ఉన్నా వినియోగదారుల ఫోరాలలో కేసు దాఖలు చేసీ చట్ట ప్రకారం ఆయా వ్యాపారస్థులపై తగిన చర్యలు తీసుకోవడమే కాక మనకు నష్టపరిహారం రాబట్టవచ్చన్నారు. అలాగే మనకొచ్చే రోగాలకు మందులు, సౌందర్య సాధనాలలో కూడా జరిగే కల్తీలు కనిపెట్టి వినియోగదారుల ఫోరంలో కేసు దాఖలు చేసి వాటిలో ఉండే నాణ్యత లేని, కల్తీలు గల మందుల విషయంలో కూడా అవి అరికట్టడానికి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్లు, విడియో ప్లేయర్లు, గీజర్స్, క్సిరాక్స్ మిషన్లు, కంప్యూటర్లు ఒకటేమిటి కొన్న ప్రతి వస్తూవులలో నాణ్యతాప్రమాణాలు పాటించక పోతే వాటిని తిరిగి ఇచ్చివేసి నూతన వస్తువులను తెచ్చుకొనే రక్షణ మనకు ఈ వినియోగదారుల రక్షణ చట్టం కల్పిస్తుందన్నారు. మనకు ఎదురయ్యే సమస్యలను పరిష్కారానికి మనం కొనే ప్రతి వస్తువు బిల్లును సంబంధిత షాపులో అడిగి తీసుకున్నపుడే సాధ్యపడుతుందన్నది గమనించాలన్నారు.

భూపాళం సతీష్‌బాబు మాట్లాడుతు వినియోగదారుల రక్షణ చట్టం ఒకు ఎత్తు అయితే సమాచార హక్కు చట్టం మరొ ఎత్తుగా అభివర్ణించారు. ఈ రెండు చట్టాలు సమాజంలో మనకు రెండు కళ్ళులాంటివన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా

మనం నష్టపరిహారం పొందవచ్చని అలాగే సమాచార హక్కు చట్టం ద్వారా మనకు అవసరమైన సమాచారాన్ని మన ముంగిటకే తెప్పించుకోవచ్చని తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005 సమాజంలో మనం ఓ వజ్రాయుధంలా ఉపయోగించవచ్చాన్నారు. ఈ చట్టంపై అవగాహన కల్పించుకుంటే విద్యార్థిఱులు వారి కుటుంబాలకు మార్గదర్శకులుగా మారతారన్నారు. ఉదహరణకు మనకు రేషన్ సరుకులు ప్రతి నెల రేషన్ డీలర్ అందివ్వరు... అడిగితే నిర్లక్ష్య పూరితంగా సమాధానం ఇస్తారు..గట్టిగా అడిగితే ఈ నెల సరుకులు ప్రభుత్వం మాకు ఇవ్వలేదు గనక మీకు ఇవ్వలేదన్న సమాధనం వస్తుంది. మనం డీలర్ వద్ద ఉన్న రిజస్టర్‌ను అడిగి చూడలేము మనకెందుకులే అని ఊరకుంటాం. అలా కాక మనకు అనుమానం వచ్చిన పక్షంలో మనం ఈ చట్టాన్ని ఉపయోగించుకొని మనకవసరమైన సమాచారాన్ని మన ఇంటికే తెప్పించుకోవచ్చు... అదీ కేవలం రూ. 10లతో అని చెప్పారు. సమస్య ఎదురైతే మన సమస్య ఎక్కడ నుంచి వస్తోంది...ఆ కార్యాలయానికి చెందిన అధికారి ఎవరు, జిల్లా అధికారి ఎవరు అన్నది గమనించి సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ఆ కార్యాలయానికి సంబందించిన ప్రజా సమాచార అధికారికి ప్రశ్నల ద్వారా అడగాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు రూ. 10 విలువ గల ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా కోర్టు ఫీజు స్టాంపు లేదా డి.డీ లేదా వ్యక్తిగతంగా వెళ్లి రసీదును తీసుకొని దరఖాస్తు చేయాల న్నారు. పట్టణ ప్రజలకు అయితే రూ. 10లు, మండల హెడ్ క్వార్టర్స్‌లో రూ. 5లు, గ్రామీణ ప్రాంతాల (బిపీఎల్) వారికయితే ఉచితంగా సమాచారం పొందవచ్చన్నది గమనించాలన్నారు. మీరు అడిగిన దరఖాస్తుపై ఆయా కార్యాలయం వారు సమాచారాన్ని 30 రోజుల్లోగా అందించని పక్షంలో రెండవ ధరఖాస్తుగా అప్పీలేట్ అథారిటీపేరున అదే కార్యాలయానికి చెందిన పై స్థాయి అధికారికి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 19(1)తో ధరఖాస్తు చేయాలన్నారు. అందులో నేను అడిగిన వివరాలు నాకందలేదు తమరు విచారించి నాకు వీలైనంత త్వరలో అందించాలని కోరాలి. వారు 45 రోజుల లోపల అందించని పక్షంలో మనం అడిగన వివరాలను, సంబంధిత కార్యాలయం వివరాలు, మనం కోరే సమాధానం, మనం పొందగోరే నష్టపరిహారాన్ని సైతం కోరుతూ రాష్ట్ర స్థాయిలో ఉన్న కమిషన్‌కు సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 19(3) ద్వారా అడగాల్సి వుంటుంది. రాష్ట్రకమీషన్ మన ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడమే కాక సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం పరిచినందుకు సంబంధిత అధికారిపై తగిన చర్యలకు ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందన్నారు.

జాతీయ మానవ హక్కుల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు యల్లంగారి మోహన్ మాట్లాడుతు దేశంలో మన హక్కుల కోసం అనేక చట్టాలు తాయరు చేశారన్నారు. అవన్నీ ఒక ఎత్తు అయితే వాటిని అమలు చెయ్యడం మరొక ఎత్తు అని పేర్కొన్నారు. వాటిలో అమలులో లోపభూయిష్టంగా ఉన్నాయన్నారు. దానివల్ల చట్టాల లక్ష్యం, ఉద్దేశ్యాలు దెబ్బతింటున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత చట్టాలు ప్రాంతీయ భాషల్లో రావాల్సి వుండిందని కాని అలా రాలేదని ప్రాంతీయ భాషల్లో చట్టాలు వుంటే, ప్రజలు ఆ చట్టాల గురించి తెలుసుకోవడానికి వీలవుతుందన్నారు. మన హక్కుల గురించి మనం తెలుసుకున్నపుడే భవిష్యత్తులో మనకెదురయ్యే సవాళ్లను సునాయశానంగా ఎదుర్కొవడానికి ఆస్కారం ఏర్పడుతుందని భావి భారత పౌరులుగా అభివర్ణించే విద్యార్థులు ఈ చట్టాలపై మంచి అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చట్టాలు మనకు చుట్టాలుగా మారిన పక్షంలో వాటంతటవే సమస్యలు పరిష్కరం అవుతాయన్నది గమనించి రెండు కళ్లులాంటివైన సమాచార హక్కు చట్టం 2005, వినియోగదారుల రక్షణ చట్టం 1986పై విద్యార్థులు మంచి అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘు సభ్యులు ఎస్.ఎం. భాషా, లోక్ అధాలత్ మెంబరు మహబూబ్‌పీరా, కళాశాల డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.












## *Activity 2 :*

### *Awareness Program on 26/12/2014 to celebrate the Consumers Week (24th -30th December)*

Chief Guest was Sri P. Ravindra nath Reddy, President, District Consumer Forum, Anantapur, Sri Suresh Kumar, Secretary- State Consumer Forum, R. Sreenivasulu , Member- Food Council, Sri K. Nabi Rasol, Secretary, District Consumer Forum addressed the meeting with the Co-ordinator Sri K.Ramachandrudu, Lecturer In Charge , Dept. of Economics

All students participated in the event and clarified their doubts with the team of experts on Consumer movement. IQAC Co-ordinator Dr. K. Venkata Ramana chaired the event representing the Principal.







